W W W.EPAPER.MAHADAILY.COM

# మహా పత్రిక

14-3-2026

వరంగల్



0

## చెరువులను, కుంటలను సంరక్షించుకోవాలి

జిల్లాలోని చెరువులు కుంటలను సంరక్షించుకోవాల్సిన అవసరం ఉందని హన్మ కొండ జిల్లా కలెక్టర్ చాహత్ జాజ్ పాయ్ అభిప్రాయపడ్డారు.శుక్రవారం కాకతీ య పట్టణాభివృద్ధి సంస్థ (కుడా) మినీ సమావేశమందిరం లో ఇరిగేషన్,రెవెన్యూ, జీ డబ్ల్యూ ఎం సి, కుడా ఇండస్ట్రీస్ శాఖల ఉన్నతాధికారులతో నిర్వహించిన సమావేశం లో కలెక్టర్ పాల్గొని సమర్థవంతం గా చేపట్టుటకు తగు సూచనలు చేశారు.








# గ్యాస్ బ్లాక్ చేయాలని చూస్తే కఠిన చర్యలు

## రాష్ట్ర పౌర సరఫరాలు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

- గ్యాస్ సరఫరా పై అపోహలు వద్దు
- బాట్లింగ్ ప్లాంట్ల లో గ్యాస్ కొరత లేదు
- వీడియో కాన్ఫరెన్స్‌లో వరంగల్ హన్మకొండ కలెక్టర్లు



గ్యాస్ కొరత అంటూ జరుగుతున్న ప్రచారాన్ని సమర్థవంతంగా తిప్పి కొట్టాలని, గ్యాస్ సరఫరాపై అపోహలు నమ్మవద్దని రాష్ట్ర పౌర సరఫరాలు, నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. గ్యాస్ సిలిండర్ల పై సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారంతోటే ఈదుస్థితి ఏర్పడిందని,గృహ వినియోగదారులతో పాటు ఆసు పత్రులకు, విద్యా సంస్థల తో పాటు ప్రభుత్వ సంస్థలకు, ఆశ్రమాలకు ప్రాధాన్యత ఇస్తామని, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఆధ్వ ర్యంలో హైలెవల్ కమిటీ పర్యవేక్షణ జరుగు తుందని మంత్రి తెలిపారు.అమెరికా-ఇరాన్‌కు మధ్య జరుగుతున్న యుద్ధం నేపథ్యంలో రాష్ట్రంలో గ్యాస్ కొరత ఏర్పడినట్లు జరుగు తున్న ప్రచారంలో ఎటువంటి వాస్తవం లేదని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు.

06

- మహా వరంగల్ బ్యూరో

04



## శ్రీ భద్రకాళి ఆలయాన్ని జాతీయ స్థాయిలో తీర్చిదిద్దుతా

### ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

వరంగల్ నగర అభివృద్ధిలో కీలకమైన భద్రకాళి చెరువు పునరుద్ధరణకు మరోసారి శ్రీకారం చుట్టామని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి తెలిపారు. గతంలో రూ.9 కోట్లతో ప్రారంభించిన పూడికతీత పనులు పూర్తి స్థాయిలో జరగకపోవడంతో ఇప్పుడు రూ.16 10 కోట్ల నిధులతో సమగ్రంగా చెరువు పూడికతీత పనులను చేపడుతున్నామని చెప్పారు.



08

## నేటి నుంచే 10 పరీక్షలు

ఈ నెల 14 నుంచి ఏప్రిల్ 16 వరకు తెలంగాణలో పదో తరగతి పరీక్షలు జరగనున్నాయి. పరీక్షల కోసం 2 వేల 6 వందల 76 పరీక్షా కేంద్రాల ఏర్పాటు చేసారు. 5 లక్షల 28 వేల 239 మంది విద్యార్థులు పదవ తరగతి పరీక్షలు రాయనున్నారు. ఉదయం 9:30 నిమిషాల నుంచి మధ్యాహ్నాం 12:30 నిమిషాల వరకు పరీక్షలు జరగనున్నాయి.



# కార్యకర్తలే పార్టీకి పునాదులు

## బూత్ స్థాయి నుంచి పార్టీని పటిష్టం చేయాలి ... బీజేపీ రాష్ట్ర నాయకులు ఎర్రబెల్లి ప్రదీప్ రావు



**మహా వరంగల్ బ్యూరో:** భారతీయ జనతా పార్టీ - పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ ప్రశిక్షణ మహాభియాన్- 2026 కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఖిలా వరంగల్ మండల కార్యశాల లో నిర్వహించిన శిక్షణ కార్యక్రమం లో బిజెపి రాష్ట్ర నాయకులు, వరంగల్ అర్బన్ కో-ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు పాల్గొని కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఎర్రబెల్లి ప్రదీప్ రావు మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీని మరింత బలోపేతం చేయడానికి ప్రతి కార్యకర్త బూత్ స్థాయిలో పార్టీని పటిష్టం చేయాలని సూచించారు. బూత్ కమిటీలను సమర్థవంతంగా ఏర్పాటు చేసి ప్రజల మధ్య పార్టీ కార్యక్రమాలను విస్తృతంగా తీసుకెళ్లాలని, కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి తో పాటు సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు చేరవేయాలని పిలుపునిచ్చారు. రాబోయే ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ ఘన విజయం సాధించాలంటే బూత్ స్థాయి నుంచే బలమైన వ్యవస్థ అవసరమని, ప్రతి కార్యకర్త అంకితభావంతో పని చేసి పార్టీ విజయానికి కృషి చేయాలని ఆయన కోరారు. కార్యక్రమ కన్వీనర్ కందిమల్ల మహేష్, మండల అధ్యక్షులు తాళ్ల పెల్లి అర్జున్, కో కన్వీనర్ గోల రాజ్ కుమార్, చంద్రమోహన్ మరియు సీనియర్ నాయకులు బైరి మురళీకృష్ణ, అంకాల జనార్ధన్, కుచన క్రాంతి, గోకే వెంకటేష్, బక్కి రంజిత్, శ్రీ రామోజీ మోహన చారి, బిల్లా కిషోర్, కార్యకర్తలు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రశాంతంగా ముగిసిన ఇంటర్ ప్రధాన పరీక్షలు

## చివరి రోజు 165 గైర్హాజరు

**హన్మకొండ మహా:** ఇంటర్మీడియేట్ ప్రధాన పరీక్షలు శుక్రవారం నాటికి ముగిసినట్లు జిల్లా మాధ్యమిక విద్యాధికారి డాక్టర్ శ్రీధర్ సుమన్ తెలిపారు. చివరి రోజు కెమిస్ట్రీ, కామర్స్ ద్వితీయ సం. 26 థియరీ పరీక్షా కేంద్రాల్లో నిర్వహించబడింది. చివరి రోజు పరీక్షలో జనరల్ మొత్తం 4582 విద్యార్థులకు గాను 4451 హాజరు కాగా 131 మంది గైర్హాజరయ్యారు. ఒకేషనల్ మొత్తం 671 విద్యార్థులకు గాను 639 హాజరు కాగా 34 మంది గైర్హాజరయ్యారు. పర్వతగిరి సోషల్ వెల్ఫేర్ జూనియర్ కళాశాలలో ముగ్గురు విద్యార్థులు ద్వితీయ భాష తెలుగు సబ్జెక్టులో డిబార్ అయినట్లు తెలిపారు. జిల్లా ఫ్లయింగ్ స్క్వాడ్ బృందం విద్యార్థుల వివరాలను ఇంటర్ బోర్డుకు పంపించారు. వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదేశానుసారం మండలస్థాయి 26 మంది అధికారులను, జిల్లా స్థాయిలో ఇద్దరు డీఈసీ సభ్యులు, 1 ఫ్లయింగ్ స్క్వాడ్, 4 సిట్టింగ్ స్క్వాడ్ సిబ్బంది విస్తృతంగా పర్యవేక్షించి ఆయా పరీక్షా కేంద్రాల్లో పరీక్షలను సమీక్షించారు. 26 పరీక్షా కేంద్రాల్లో వైద్య సిబ్బంది బందోబస్తు సిబ్బంది విధులు నిర్వహించారు. పరీక్షలను డీఈసీ సభ్యులు మాధవరావు, విజయ నిర్మలలు పూర్తిస్థాయిలో పర్యవేక్షించారు.



# పరీక్ష కేంద్రాల వద్ద నిషేధాజ్ఞలు అమలు

## వరంగల్ సెంట్రల్ జోన్ డీసీపీ దార కవిత




**మహా వరంగల్ బ్యూరో:** పదవ తరగతి పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు పరీక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశామని వరంగల్ సెంట్రల్ డీసీపీ తెలిపారు. జిల్లా పరిధిలోని పరీక్ష కేంద్రాల వద్ద శాంతిభద్రతల రక్షణ లో భాగంగా సెక్షన్ 163 బిఎన్ఎస్ఎస్ (144 సెక్షన్) అమలు చేయనున్నట్లు తెలిపారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని మొత్తం 150 పరీక్ష కేంద్రాల్లో హన్మకొండ 64,వరంగల్ 47, జనగామ 39 రేపటి నుండి ఏప్రిల్ 16 నుండి 2026 వరకు ఉదయం 9 30 గంటల నుండి మధ్యాహ్నం 12 30 గంటల వరకు పరీక్షలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. పరీక్షల సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యలుగా ఈ నిషేధాజ్ఞలు అమలులో ఉంటాయని డీసీపీ తెలిపారు. ఈ సందర్భంగా పరీక్ష కేంద్రాల పరిసరాల్లో ముగ్గురు లేదా అంతకంటే ఎక్కువ మంది వ్యక్తులు గుమికూడ రాదని, సభలు, సమావేశాలు, ర్యాలీ లు, ధర్నాలు నిషేధించడం అలాగే పరీక్ష కేంద్రాల నుండి 500 మీటర్ల పరిధిలోని అన్ని జిరాక్స్ కేంద్రాలు తేది రేపటి నుండి ఏప్రిల్ 16 నుండి 2026 వరకు ప్రతిరోజూ ఉదయం 6 00 గంటల నుండి మధ్యాహ్నం 2 00 గంటల వరకు మూసివేయాలని డీసీపీ ఆదేశించారు. ఎవరైనా ఈ ఉత్తర్వులను అతిక్రమిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోబడుతాయని డీసీపీ హెచ్చరించారు.

మహా పత్రిక

# 2027 జనాభా గణన సర్వే దేశాభివృద్ధికి కీలకం

## వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద






**మహా వరంగల్ బ్యూరో:** 2027 జనాభా లెక్కలు ప్రభుత్వ పథకాల అమలు, దేశాభివృద్ధికి కీలకమని, జనగణన కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించేందుకు సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పేర్కొన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రణాళిక శాఖ ఆధ్వర్యంలో జిల్లాలో జనాభా గణన--2027 నిర్వహణపై జిల్లా, మండల, మున్సిపల్ స్థాయి అధికారులకు మూడు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాస్థాయిలో జనాభా గణనను సమర్థమంతంగా నిర్వహించేందుకు అవసరమైన విధానాలు, మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలన్నారు. జనాభా గణన కార్యక్రమం రెండు దశల్లో నిర్వహించబడుతుందని తెలిపారు. మొదటి దశలో ఇళ్ల జాబితా (హౌస్‌లిస్టింగ్) మరియు గృహాల గణన నిర్వహించబడుతుందని, తెలంగాణ రాష్ట్రంలో ఈ దశ మే 11, 2026న ప్రారంభమై జూన్ 9, 2026 వరకు కొనసాగుతుంది. రెండవ దశలో జనాభా గణన (పాపులేషన్ ఎన్యుమరేషన్) ప్రక్రియ ఫిబ్రవరి 2027లో నిర్వహించబడుతుందని, మార్చి 1, 2027ను రిఫరెన్స్ తేదీగా పరిగణిస్తారని అన్నారు. ఈసారి జరగనున్న జనాభా గణనను దేశంలో తొలిసారిగా డిజిటల్ విధానంలో నిర్వహించనున్నారని, మొబైల్ యాప్‌లు, వెబ్ పోర్టల్‌లను ఉపయోగించి గణన ప్రక్రియను నిర్వహించనున్నట్లు తెలిపారు. అదేవిధంగా ప్రజలు తమ వివరాలను తామే స్వయంగా ఆన్‌లైన్ ద్వారా నమోదు చేసుకునేందుకు ప్రత్యేక పోర్టల్‌ను గణన ప్రారంభానికి సుమారు 15 రోజుల ముందు అందుబాటులో ఉంచనున్నట్లు తెలిపారు.మొదటి దశలో నిర్వహించబడే ఇళ్ల జాబితా గృహాల గణనలో ఇంటి నిర్మాణానికి ఉపయోగించిన పదార్థాలు, ఇంటి పరిస్థితి, కుటుంబ యజమాని వివరాలు, త్రాగునీటి సౌకర్యం, మురుగునీటి పారుదల వ్యవస్థ, మరుగుదొడ్ల లభ్యత, వంటగది సౌకర్యం వంటి వివరాలతో పాటు రేడియో, టెలివిజన్, స్మార్ట్‌ఫోన్, కంప్యూటర్, సైకిల్, కారు వంటి గృహ సౌకర్యాలకు సంబంధించిన మొత్తం 33 ప్రశ్నలకు సంబంధించిన వివరాలను ఎన్యుమరేటర్లు ప్రతి ఇంటికి వెళ్లి సేకరించే విధానాన్ని ఈ శిక్షణలో వివరించనున్నట్లు తెలిపారు.అదేవిధంగా ప్రతి మండలంలోని రెవెన్యూ గ్రామాలను, పట్టణాల్లోని వార్డులను గణన బ్లాకులుగా ఎలా విభజించాలి, గణన ప్రక్రియను ఎలా నిర్వహించాలి అనే అంశాలపై అధికారులకు శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా వరంగల్ జిల్లా ముఖ్య ప్రణాళికాధికారి చంద్రకళ మాట్లాడుతూ జిల్లాలోని వివిధ శాఖల అధికారుల బాధ్యతలను వివరించారు. అన్ని శాఖల సమన్వయంతో జనాభా గణన కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ శిక్షణ కార్యక్రమాన్ని జనాభా గణన విభాగం హైదరాబాద్‌కు చెందిన సంయుక్త సంచాలకులు డి. సుబ్బరాజు, గణాంక అధికారి ఎస్. సతీష్ మూడు రోజుల పాటు నిర్వహించ నున్నారు.ఈ శిక్షణ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు సంధ్యారాణి, వై వి గణేష్, డిఆర్ ఓ విజయలక్ష్మి, జెడ్పి సీఈఓ రామ్ రెడ్డి,సిపిఓ చంద్రకళ, ఆర్డీఓలు సుమా, ఉమారాణి, మునిసిపల్ కమిషనర్లు, తహసిల్దార్లు, ఎంపీడీవోలు, జిల్లా స్థాయి అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# రైతుల పంట అమ్మకంపై ఆర్థిక భారాన్ని తగ్గించాలి

## దడువాయిల చార్జీలు మార్కెట్ కమిటీ భరించాలి

### జిల్లా అదనపు కలెక్టర్‌కు వినతి పత్రం

**మహా వరంగల్ బ్యూరో:** వరంగల్ వ్యవసాయ మార్కెట్లో రైతుల పంట అమ్మకం పై ఆర్థిక భారాన్ని వేయవద్దని, శనివారం రైతు సంఘాల నాయకులు జిల్లా అసిస్టెంట్ కలెక్టర్ ను కలిసి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వరంగల్ ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ కు రైతులు పండించిన పంటను అమ్ముకోవడానికి తూకం వేసే దాడువాయి లకు మార్కెట్ కమిటీ బస్తా ఒకన్టికి 6.25 రూపాయల చొప్పున రైతులే చెల్లిస్తున్నారు . దాడువాయిలకు రెండు సంవత్సరాలకు ఒకసారి 20% రేట్లు జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో పెంచుతున్నారు. వీరికి 1963 సంవత్సరం నుండి కొన్ని సంవత్సరాలు మార్కెట్ కమిటీ చెల్లించేది, మళ్లీ కొన్ని సంవత్సరాల రైతుల పంటను కొనుగోలు చేసే వ్యాపారస్తులు చెల్లించేవారు. 2012 సంవత్సరం నుండి రైతులు చెల్లించే విధంగా ప్రభుత్వ అధికారులు గెజిట్ ను విడుదల , చేయడంతో ఆనాటి నుండి ఈరోజు వరకు రైతులే భరిస్తున్నారు. రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంటను మార్కెట్లో కి అమ్ముకోవడానికి తీసుకొస్తే అనేకమైన ఖర్చుల నేపంతో వారిపై ఆర్థికంగా భారం మోపుతున్నారు. రైతులు ఈ ఖర్చుల భారం మోయలేక మార్కెట్లోకి పంటను తీసుకురాకుండా గ్రామాల్లోని ప్రవేటు వ్యాపారస్తులకు పంటను అమ్ముకోవడంతో మార్కెట్కు వచ్చే కోట్ల ఆదాయాన్ని రాకుండా పోతున్నది.రైతులు గ్రామాలలో ప్రైవేటు వ్యాపారులకు అమ్మడం వలన సరైన ధర కూడా అందడం లేదు . రైతులపై ఖర్చుల భారాన్ని తగ్గియ్యాలని ప్రభుత్వాలు అంటూనే ఉన్నాయి. కాగా ఈరోజు వరకు అమలు చేయడం లేదు. ఇప్పటికైనా మార్కెట్లోని దడువాయి ల చార్జీలు మార్కెట్ కమిటీ లు చెల్లించాలని డిమాండ్ చేస్తున్నాం. వినతి పత్రం ఇచ్చిన వారిలో తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కన్వీనర్ సోమిడి శ్రీనివాస్ అఖిల భారత రైతు కూలి సంఘం ఏఐకేఎంఎస్ ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాచర్ల బాలరాజు అఖిల భారత కిసాన్ సంఘటన్ జిల్లా అధ్యక్షులు సుధమల్ల భాస్కర్ తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఓదెల రాజయ్య బండి వెంకటేశ్వర్లు ఉన్నారు.

# శ్రీ భద్రకాళి ఆలయాన్ని జాతీయ స్థాయిలో తీర్చిదిద్దుతాం

- శ్రీ భద్రకాళి చెరువు పూడికతీతకు శ్రీకారం
- రూ.16 10 కోట్లతో పనుల ప్రారంభించిన ఎమ్మెల్యే నాయిని
- అభివృద్ధిపై రాజకీయాలు  చేయొద్దు ప్రతిపక్షాల పై ఫైర్

**మహా వరంగల్ బ్యూరో:** వరంగల్ నగర అభివృద్ధిలో కీలకమైన భద్రకాళి చెరువు పునరుద్ధరణకు మరోసారి శ్రీకారం చుట్టామని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి తెలిపారు. గతంలో రూ.9 కోట్లతో ప్రారంభించిన పూడికతీత పనులు పూర్తి స్థాయిలో జరగకపోవడంతో ఇప్పుడు రూ.16 10 కోట్ల నిధులతో సమగ్రంగా చెరువు పూడికతీత పనులను చేపడుతున్నామని చెప్పారు. శుక్రవారం 99 రోజుల ప్రజా పాలన- ప్రగతి ప్రణాళికలో భాగంగా భద్రకాళి సుందరీకరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్, నగర మేయర్ గుండు సుధారాణి లతో కలిసి కొబ్బరికాయ కొట్టి పనులకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భద్రకాళి అమ్మవారి ఆశీస్సులతో ఎలాంటి అంతరాయాలు లేకుండా చెరువు పునరుద్ధరణ, మాడ విధుల పనులు చేపడుతున్నామని తెలిపారు. అభివృద్ధి పనుల విషయంలో ఎక్కడా ఓటు బ్యాంకు రాజకీయాలు చూడలేదని స్పష్టం చేశారు. ప్రతిపక్ష పార్టీ నాయకులు అభివృద్ధి కార్యక్రమాలు జరిగితే తమకు చెడ్డపేరు వస్తుందనే భయంతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తు న్నారని మండిపడ్డారు. సమిష్టి నాయకత్వంతో వరంగల్ నగరాన్ని అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలబెట్టేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. భద్రకాళి చెరువు సుందరీకరణలో భాగంగా ఆలయం నుంచి బండ్ వైపు గ్లాస్ వంతెన ఏర్పాటు చేసే ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని వెల్లడించారు. దేశవ్యాప్తంగా భక్తులు వచ్చి దర్శించుకునేలా భద్రకాళి ఆలయాన్ని ప్రధాన పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తామని తెలిపారు. గత పాలకులు అమ్మవారి పేరును రాజకీయ లబ్ధికి వినియోగించుకున్నారని, తమ అనుచరులకు ఆలయ పరిసరాల్లో వ్యాపార సంస్థలు ఇచ్చి రేట్లు పెంచి ప్రజలకు భారంగా మార్చారని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి విమర్శించారు. గతంలో 70 ఏళ్ల క్రింద పూడికతీత జరిగిన చెరువును నేడు మళ్లీ మా హయాంలో జరగడం చాలా సంతోషంగా ఉందని అన్నారు.







## జర్నలిస్టులకు న్యాయం జరిగేలా నాయకులు కృషి చేయాలి

**టీజీ డిజిటల్ కేబుల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడిగా వేణుగోపాల్**



**మహా వరంగల్ బ్యూరో:** తెలంగాణ డిజిటల్ మీడియా కేబుల్ న్యూస్ అసోసియేషన్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కమిటీని ప్రకటించడం జరిగింది. వరంగల్ జిల్లా అధ్యక్షుడిగా ఏ-1 టీవీ మీడియా ఛానల్ కమటం వేణుగోపాల్ ను రాష్ట్ర కమిటీ అధికారకంగా నియమించడం జరిగింది. తేదీ 13 03 2026 నుండి రెండు సంవత్సరాల పాటు వేణుగోపాల్ పదవిలో కొనసాగుతారని తెలంగాణ డిజిటల్ కేబుల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు రాచర్ల గోపి ప్రకటిం చారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు రాచర్ల గోపి వరంగల్ జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైన కమటం వేణుగోపాల్‌కు శుభాకాంక్షలు తెలుపు తూ కేబుల్ ఛానల్ వ్యవస్థలో పని చేస్తు న్న ప్రతి ఒక్క జర్నలిస్టు కు అందవలసిన పథకాలు అందించే విధంగా కృషి చేయాలని కోరారు.



## పరకాల పట్టణ అభివృద్ధికి కృషి చేయాలి

### పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి

**మహా వరంగల్ బ్యూరో:** పరకాల పట్టణ కేంద్రంలోని పరకాల మున్సిపాలిటీ సమావేశ మందిరంలో శుక్రవారం మున్సిపల్ చైర్మన్ పావుశెట్టి సునీల్ అధ్యక్షతన నిర్వహించిన సాధారణ కౌన్సిల్ సమావేశానికి ముఖ్యఅతిథిగా పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... పరకాల పట్టణ అభివృద్ధికి మున్సిపాలిటీ అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇవ్వాలని, పట్టణ అభివృద్ధి పనులు వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. పట్టణ ప్రజల సమస్యలను గుర్తించి వాటికి తక్షణ పరిష్కారం చూపేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు సమర్థవంతంగా అందించేందుకు కృషి చేయాలని సూచించారు. అలాగే తాగునీరు, పారిశుధ్యం, తదితరా అంశాలపై చర్చించారు. ముఖ్యంగా పట్టణ కేంద్రంలో పెండింగ్లో ఉన్న అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు.



## 10 వ తరగతి వార్షిక పరీక్షా కేంద్రాల వద్ద నిషేధాజ్ఞలు

### ఈస్ట్ జోన్ డీసీపీ అంకిత్ కుమార్

**మహా వరరల్ బ్యూరో:** పదవ తరగతి పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు పరీక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశామని ఈస్ట్ డీసీపీ తెలిపారు. జిల్లా పరిధిలోని పరీక్ష కేంద్రాల వద్ద శాంతిభద్రతల రక్షణ లో భాగంగా సెక్షన్ 163 బి ఎన్ఎస్ ఎస్ (144 సెక్షన్) అమలు చేయనున్నట్లు తెలిపారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని మొత్తం 150 పరీక్ష కేంద్రాల్లో( హన్మకొండ 64, వరంగల్ 47, జనగామ 39) రేపటి నుండి ఏప్రిల్ 16 నుండి 2026 వరకు ఉదయం 9 30 గంటల నుండి మధ్యాహ్నం 12 30 గంటల వరకు పరీక్షలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. పరీక్షల సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యలుగా ఈ నిషేధాజ్ఞలు అమలులో ఉంటాయని డీసీపీ తెలిపారు. పరీక్ష కేంద్రాల పరిసరాల్లో ముగ్గురు లేదా అంతకంటే ఎక్కువ మంది వ్యక్తులు గుమికూడి రాదని సభలు, సమావేశాలు, ర్యాలీ లు, ధర్నాలు నిషేధమని పరీక్ష కేంద్రాల నుండి 500 మీటర్ల పరిధిలోని అన్ని జిరాక్స్ కేంద్రాలు తేది రేపటి నుండి ఏప్రిల్ 16 నుండి 2026 వరకు ప్రతిరోజూ ఉదయం 6 00 గంటల నుండి మధ్యాహ్నం 2 00 గంటల వరకు మూసివేయాలని డీసీపీ ఆదేశించారు. ఎవరైనా ఈ ఉత్తర్వులను అతిక్ర మిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోబడుతాయని డీసీపీ అంకిత్ కుమార్ హెచ్చరించారు.

## ఆయుష్ ఔషధ నాణ్యత, సరఫరాపై లోక్‌సభలో ప్రశ్నించిన వరంగల్ ఎంపీ



**మహా వరంగల్ బ్యూరో:** వరంగల్ జిల్లాలో ప్రభుత్వ ఆయుష్ వైద్య సంస్థల్లో మందుల నాణ్యత, నిరంతర సరఫరాపై వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య లోక్‌సభలో ప్రశ్నించారు. గత మూడు సంవత్సరాల్లో వరంగల్‌లోని ప్రభుత్వ ఆయుష్ కేంద్రాల్లో మందుల నాణ్యత పై ఎలాంటి తనిఖీలు నిర్వహించారో వివరాలు ఇవ్వాలని కేంద్ర ఆయుష్ మంత్రిత్వ శాఖను ఎంపీ కోరారు.అలాగే ఆయుష్ వైద్య కేంద్రాల్లో సరఫరా అయ్యే మందులపై సంవత్సరం వారీగా చేసిన తనిఖీలు, సేకరించిన నమూనాలు, పరీక్షల ఫలితాలు, నాసిరకం లేదా నకిలీగా తేలిన మందుల వివరాలు తెలియజేయాలన్నారు. నాణ్యత ప్రమాణాలు పాటించని తయారీదారులు లేదా సరఫరాదారుల పై తీసుకున్న చర్యలు లైసెన్స్ సస్పెన్షన్, రద్దు, బ్లాక్‌లిస్టింగ్, బకాయిల వసూళ్లు, కేసులు నమోదు వంటి చర్యలపై వివరాలు కోరారు. అదేవిధంగా, ఆయుష్ మందుల కొరత లేకుండా ఉండేందుకు నేషనల్ ఆయుష్ మిషన్ నామ్ లేదా ఇతర కేంద్ర పథకాల కింద డిజిటల్ స్టాక్ మానిటరింగ్ వ్యవస్థ అమలు చేస్తున్నారా అనే అంశంపై కూడా ఎంపీ ప్రశ్నించారు. దీనికి సమాధానంగా కేంద్ర ఆయుష్ శాఖ సహాయ మంత్రి ప్రతాప్‌రావ్ జాధవ్ మాట్లాడుతూ ప్రజారోగ్యం రాష్ట్ర ప్రభుత్వ పరిధిలో ఉండే అంశమని తెలిపారు. తెలంగాణలోని వరంగల్ సహా అన్ని ప్రాంతాల్లో ప్రభుత్వ ఆయుష్ ఆసుపత్రులకు నాణ్యమైన మందుల సరఫరా బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదేనని స్పష్టం చేశారు. తెలంగాణ ప్రభుత్వం ఇచ్చిన వివరాల ప్రకారం ఆయుష్ విభాగం ద్వారా మందుల నమూనాలను యాదృచ్ఛికంగా, బ్యాచ్ వారీగా సేకరించి పరీక్షలు నిర్వహిస్తున్నారని తెలిపారు. నాణ్యత పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించిన మందులనే ఆసుపత్రులకు సరఫరా చేస్తున్నట్లు వెల్లడించారు. నాణ్యతలో లోపాలు తేలితే సరఫరాదారులు తమ ఖర్చుతోనే మందులను వెనక్కి తీసుకుని కొత్తవి అందజేయాల్సి ఉంటుందని తెలిపారు.అలాగే తెలంగాణలో ఈ- ఔషధి డిజిటల్ వ్యవస్థను అమలు చేసి ఆయుష్ మందుల నిల్వలు, సరఫరాను పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు. ఆయుష్ ఆసుపత్రుల సూపరింటెండెంట్లు లేదా వైద్యాధికారులు ఈ వ్యవస్థ ద్వారా మందుల కోసం ఇండెంట్ పెట్టే అవకాశం ఉందని, స్టాక్ వివరాలు ఆన్లైన్లో అందుబాటులో ఉండటంతో అక్రమాలు, కొరతల ను నివారించవచ్చని పేర్కొన్నారు. వరంగల్ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో ఆయుష్ వైద్య వ్యవస్థ బలోపేతంపై ఎంపీ డా. కడియం కావ్య నిరంతరం కృషి చేస్తానని తెలిపారు.

FOLLOW: @ANNTELUGU
14-3-2026
WWW. EPAPER.MAHAADAILY.COM
వరంగల్
మహా పత్రిక
ANN తెలుగు

# గ్యాస్ బ్లాక్ చేయాలని చూస్తే కఠిన చర్యలు

- రాష్ట్ర పౌర సరఫరాలు, నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి
- గ్యాస్ సరఫరా పై అపోహలు వద్దు
- బాట్లింగ్ ప్లాంట్లలో గ్యాస్ కొరత లేదు
- వీడియో కాన్ఫరెన్స్‌లో వరంగల్ హన్మకొండ కలెక్టర్లు

**మహా వరంగల్ బ్యూరో:** గ్యాస్ కొరత అంటూ జరుగుతున్న ప్రచారాన్ని సమర్థవంతంగా తిప్పి కొట్టాలని, గ్యాస్ సరఫరా పై అపోహలు నమ్మవద్దని రాష్ట్ర పౌర సరఫరాలు, నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు.

గ్యాస్ సిలిండర్ల పై సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారంతోటే ఈ దుస్థితి ఏర్పడిందని, గృహ వినియోగదారులతో పాటు ఆసుపత్రులకు, విద్యా సంస్థలతో పాటు ప్రభుత్వ సంస్థలకు, ఆశ్రమాలకు ప్రాధాన్యత ఇస్తామని, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఆధ్వర్యంలో హైలెవల్ కమిటీ పర్యవేక్షణ జరుగుతుందని మంత్రి తెలిపారు. అమెరికా-ఇరాన్ కు మధ్య జరుగుతున్న యుద్ధం నేపథ్యంలో రాష్ట్రంలో గ్యాస్ కొరత ఏర్పడినట్లు జరుగుతున్న ప్రచారంలో ఎటువంటి వాస్తవం లేదని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. ప్రజల్లో లేని పోనీ అపోహలు సృష్టించి వారిని గందరగోళంలో పడేసే లా జరుగుతున్న ప్రచారం పై అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని ఆయన అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో ఎల్.పి.జి గ్యాస్ సరఫరా పై వినియోగదారులు గందరగోళం చెందుతున్న దృష్ట్యా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి శుక్రవారం డాక్టర్ బి.ఆర్ అంబెడ్కర్ సచివాలయంలో సహచర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు,పౌర సరఫరాల శాఖా కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర లతో కలిసి జిల్లాల కలెక్టర్లు, ఎస్.పి లు,పోలీస్ కమిషనర్లతో వీడియో కాన్ఫరెన్స్ః నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో వరంగల్ కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, హన్మకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఎల్.పి.జి గ్యాస్ సరఫరా






విషయంలో ఎటువంటి గందరగోళానికి గురి కావొద్దని,గృహ వినియోగదారులకు సరిపడా సరఫరా చేస్తామని భరోసా ఇచ్చారు. సోషల్ మీడియా వేదిక ద్వారా జరుగుతున్న తప్పుడు ప్రచారంతోటే కృత్రిమంగా గ్యాస్ కొరత సృష్టించేందుకు జరుగుతున్న ప్రచారాన్ని ఆయన తీవ్రస్థాయిలో తిప్పి కొట్టారు. ఇటువంటి గందరగోళం ఏర్పడినందునే రోజు వారిగా 72% బుకింగ్స్ జరుగుతున్నాయని అయితే గృహ వినియోగదారులతో పాటు ఆసుపత్రిలకు, విద్యాసంస్థలకు, వృద్ధాశ్రమలకు, ప్రభుత్వ సంస్థలకు ప్రాధన్యత క్రమంలో సరఫరా చేసేందుకు ప్రభుత్వం సన్నద్ధంగా ఉందని ఆయన స్పష్టం చేశారు.రాష్ట్రంలో 810 ఎల్.పి.జి డిస్ట్రిబ్యూటర్ల ద్వారా గ్యాస్ సరఫరా జరుగుతుందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా కోటి 29 లక్షల ఎల్.పి.జి కనెక్షన్లు ఉండగా రోజు వారిగా 2.5 లక్షల సిలిండర్ల సరఫరా జరుగుతుందని ఆయన వివరించారు. ఇప్పటి వరకు రాష్ట్రంలోనీ బాట్లింగ్ ప్లాంట్లలో గ్యాస్ కొరత ఉన్నట్లు ఎక్కడా నమోదు కాలేదని ఆయన చెప్పారు. అపోహలను అడ్డుపెట్టుకుని బ్లాక్ చేయాలని చూస్తే ప్రభుత్వం ఎంత మాత్రం ఉపేక్షించదని, కఠినమైన చర్యలకు ఉపక్రమిస్తుందని ఆయన హెచ్చరించారు. తాజగా జరుగుతున్న ప్రచారాన్ని అడ్డుపెట్టుకొని అక్రమంగా గ్యాస్ నిలువ చేయడం, అక్రమంగా మళ్లించడం ,బ్లాక్ మార్కెటింగ్ కు పాల్పడడం వంటి చర్యలకు పాల్పడనందుకు గాను ఇప్పటి వరకు 288 కేసులు నమోదు చేశామన్నారు.ఎల్.పి.జి డిస్ట్రిబ్యూటర్లు ఇదే విదంగా ప్రవర్తిస్తే మరిన్నీ కఠిన చర్యలకు ఉపక్రమించాలని ఆయా జిల్లాల కలెక్టర్లకు, ఎస్.పి లు, పోలీస్ కమీషనర్లకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశించారు. అదే సమయంలో రాష్ట్ర వ్యాప్తంగా కమాండ్ కంట్రోల్ సెంటర్ ను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని ఆయన తెలిపారు. ఆయా జిల్లాల్లో కలెక్టర్ అధ్యక్షతన ప్రత్యేక అధికారుల కమిటీ ఏర్పాటు చేసి రోజువారీ నిల్వలు, సరఫరా పరిస్థితిని సమీక్షించాలని ఆయన సూచించారు. పట్టణ ప్రాంతాల్లో 25 రోజుల కొకసారి , గ్రామీణ 45 రోజులకు ఒకమారు ఎల్.పి.జి బుక్ చేసుకోవాలని ఆయన గ్యాస్ వినియోగదారులకు సూచించారు. అదే సమయంలో అపోహలను నమ్మి అవసరానికి మించి సిలిండర్లు బుక్ చేసుకోవొద్దని, గృహ వినియోగ దారులకు సరిపడా గ్యాస్ సరఫరా చేస్తామని, ప్రభుత్వం దగ్గర ఉండి ఎప్పటికప్పుడు పరిస్థితులను సమీక్షిస్తుందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి రాష్ట్ర ప్రజలకు విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ యాసంగి ధాన్యం సేకరణ కు గన్నీలు,ధాన్యం నిల్వకు స్పేస్ ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. జిల్లాలలో వరి సాగు పెరిగిందని,పంటల స్థితి గతులు ననుసరించి సాగు నీరు అందిస్తూ వైవిధ్యత పంటలను ప్రోత్సహించాలని అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్లు జి.సంధ్యారాణి, రవి, డిసిపి లు ధార కవిత, అంకిత్ కుమార్ లతో పాటు సంబంధిత శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.



# పౌష్టికాహారంతోనే గర్భిణీలకు సంపూర్ణ ఆరోగ్యం

**తొర్రూరు మహా:** దంతాలపల్లి మండలం పెద్దాముప్పారం అంగన్వాడీ వివిధ సెంటర్ల ఆధ్వర్యంలో ఏ ఎల్ ఎం కమిటీ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ఐసిడిఎస్ సూపర్వైజర్ శ్రీలత విచ్చేసారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పిల్లలు బాలింతలు గర్భిణీలకు పౌష్టికారాన్ని అందించే అంగన్వాడి సెంటర్ల పనితీరు అభినందనీయమని అన్నారు. ఆరోగ్యమే మహాభాగ్యం అందుకు పుట్టే బిడ్డల నుండి పెరిగే పిల్లల పెరుగుదల వరకు ప్రభుత్వం ద్వారా అంగన్వాడీ కేంద్రాలు పౌష్టికారాన్ని అందించడం వల్ల ఆరోగ్యమైన సమాజ నిర్మాణానికి కృషి చేస్తున్నాయని వారి సేవలు ప్రశంసనీయమని అన్నారు, లబ్ధిదారులు ప్రతి ఒక్కరూ అంగన్వాడి సేవలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీదేవి, ఉప సర్పంచ్ గోడిశాల లక్ష్మి, అంగన్వాడి టీచర్లు మూరగుండ్ల స్వరూప, రమ,పద్మాజ్యోతి,శాంత, నరసమ్మ పద్మ పూలమ్మ, శిల్ప అరుణ, తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ సుధాకర్ రావు ఆశయ సాధనకు కృషి చేయాలి

**తొర్రూరు మహా:** నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన, అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు, వైద్య సేవలు అందించిన మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సుధాకర్ రావు ఆశయాలను కొనసాగించాలనీ బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పసుమర్తి సీతారాములు అన్నారు . శుక్రవారం డివిజన్ కేంద్రం లోనీ విశ్రాంతి భవన్ లో డాక్టర్ ఎన్ఎస్ రావు ట్రస్ట్ నిర్వాహకులు పల్లె యాకన్న గౌడ్ ఆధ్వర్యంలో డాక్టర్ సుధాకర్ రావు 2వ వర్ధంతినీ పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాల లు వేసి ఘనంగా నివాళి అర్పించారు. అనంతరం అన్నదాన కార్యక్రమన్నీ నిర్వహించారు. కార్యక్రమానికి సహకరించిన ఎండీ అప్రుజు, మాజీ సర్పంచ్ రావుల శ్రీనివాస్ రెడ్డి, విరమనేని యాకంత రావు, ల్యాబ్ అనిల్, లక్ష్మి నారాయణ, దామెర సరేష్. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కుర్ర శ్రీనివాస్ గౌడ్, రాయిశెట్టి వెంకన్న, లెగల వెంకట్ రెడ్డి, దంతాలపల్లి జనార్దన్, బత్తినీ అనిల్ గౌడ్, లక్ష్మణ్, మురళీ, లాల్ పాల్గొన్నారు.



# చట్టసభల్లో రాజకీయ విలువలను కాపాడిన ఓంకార్

## మార్చి 17 చలో హైదరాబాద్ ను జయప్రదం చేయాలి

## ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్

**మహా వరంగల్ బ్యూరో:** ప్రస్తుత యుద్దోన్మాద మతోన్మాద అవినీతికర నేరమయ ప్రలోభాల రాజకీయాల్లో విలువలను పెంపొందించేందుకు చట్టసభల్లో ఓంకార్ పాత్ర ఎంతో ఆదర్శనీయమని, ఈ క్రమంలో చట్టసభల్లో ఓంకార్ పాత్ర అనే అంశంపై మార్చి 17న హైదరాబాదు రవీంద్ర భారతిలో సభ నిర్వహిస్తున్నట్లు ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ తెలిపారు. ఈ సభను జయప్రదం చేసేందుకు పార్టీ కార్యకర్తలు నాయకులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. భారత మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ (ఐక్య)– ఎంసిపిఐ(యు) వరంగల్ జిల్లా కార్యదర్శి వర్గ సమావేశం కామ్రేడ్ కన్నం వెంకన్న అధ్యక్షతన స్థానిక ఓంకార్ భవన్ లో జరిగింది. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ మాట్లాడుతూ ఓట్లు సీట్లు అధికారం సంపాదననే ధ్యేయంగా రాజకీయ విలువలను భ్రష్టు పట్టించిన విధానాలను నిరసిస్తూ, నీతి నిజాయితీ ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా జీవితాన్ని సర్వస్వం త్యాగం చేసిన మార్క్సిస్టు మహా నాయకుడు అమరజీవి కామ్రేడ్ మద్ది కాయల ఓంకార్ జీవిత చరిత్రను ఆదర్శ రాజకీయాలను చట్టసభలలో ఆయన పాత్రను నెమరు వేసుకునేందుకు కామ్రేడ్ ఓంకార్ శత జయంతి వార్షికోత్సవాల సందర్భంగా మార్చి 17న హైదరాబాదులోని రవీంద్రభారతిలో సభ నిర్వహిస్తున్నట్లు దీనికి అధికార ప్రతిపక్ష వామపక్ష పార్టీలు సామాజిక సంఘాల ముఖ్య నాయకత్వాన్ని ఆహ్వానించినట్లు



ఈ సభను జయప్రదం చేసేందుకు పార్టీ కార్యకర్తలు నాయకులు కృషి చేయాలని తగిన విధంగా సమీకరణ చేయాలని కోరారు. వర్గ సామాజిక ప్రజా ఉద్యమాలను ఉధృతం చేసి నీతి నిజాయితీ ప్రత్యామ్నాయ రాజకీయాలను పెంపొందించేందుకు కామ్రేడ్ ఓంకార్ అనుసరించిన పద్ధతులను విధానాలను ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గోనె కుమారస్వామి మంద రవి జిల్లా సహాయ కార్యదర్శి నర్ర ప్రతాప్ నగర కార్యదర్శి మాలోత్ సాగర్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కుసుంబ బాబురావు ముక్కెర రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

# రంజాన్ పవిత్రతకు సోదర భావానికి ప్రతీక

## ఇఫ్తార్ విందులో పాల్గొన్న డీసీసీ అధ్యక్షులు, కుడా ఛైర్మన్ ఎమ్మెల్యే నాయిని

## మత సామరస్యానికి ప్రతీక రంజాన్ ఇఫ్తార్ విందు

**మహా వరంగల్ బ్యూరో:** వరంగల్ వెస్ట్ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో జక్రియా ఫంక్షన్ హాల్‌లో ఘనంగా ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ముఖ్య అతిథిగా పాల్గొన్న హనుమకొండ డీసీసీ అధ్యక్షులు, కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి. ముస్లిం సోదరులతో కలిసి ఇఫ్తార్ విందులో పాల్గొని, వారి తో మమేకమై పవిత్ర రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, సీనియర్ నాయకులు బొద్దిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, సీనియర్ మైనారిటీ నాయకులు, కార్పొరేటర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇనగాల వెంకట్రామ్ రెడ్డి మాట్లాడుతూ రంజాన్ మాసం క్రమశిక్షణకు, దాతృత్వానికి సోదరభావానికి నిదర్శనమని, కులమతాలకు అతీతంగా అందరూ కలిసి మెలిసి ఉండటమే కాంగ్రెస్ ప్రభుత్వ ఆశయమని కొనియాడారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం మైనారిటీల సంక్షేమానికి పెద్దపీట వేస్తుందని, అన్ని వర్గాల అభివృద్ధికి తాము కట్టుబడి ఉన్నామని స్పష్టం చేశారు. అభివృద్ధి పనుల్లో వేగం పెంచుతూనే, ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాల ద్వారా ప్రజల మధ్య బంధాలను బలోపేతం చేస్తున్నామని తెలిపారు. ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి కృషితో ఇంత పెద్ద ఎత్తున ముస్లిం సోదరులందరూ ఒకే చోట చేరి విందులో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు.





ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మైనారిటీ నేతలు, స్థానిక ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



# చెరువులను, కుంటలను సంరక్షించుకోవాలి

హన్మకొండ జిల్లా కలెక్టర్ చాహత్ జాజ్ పాయ్

**మహా వరంగల్ బ్యూరో:** జిల్లాలోని చెరువులు కుంటలను సంరక్షించుకోవాల్సిన అవసరం ఉందని హన్మకొండ జిల్లా కలెక్టర్ చాహత్ జాజ్ పాయ్ అభిప్రాయపడ్డారు. శుక్రవారం కాకతీయ పట్టణాభివృద్ధి సంస్థ (కుడా) మినీ సమావేశ మందిరం లో ఇరిగేషన్,రెవెన్యూ, జీ డబ్ల్యూ ఎం సి, కుడా ఇండస్ట్రీస్ శాఖల ఉన్నతాధికారులతో నిర్వహించిన సమావేశం లో కలెక్టర్ పాల్గొని సమర్థవంతం గా చేపట్టుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నగర పరిధి లోని నీటి వనరు లైన చెరువులు కుంటలను సంరక్షించుకోవాల్సిన అవసరం ఉందని ఇందుకోసం ముందుగా అంచనా, ప్రణాళిక -- నీటి నాణ్యత, కాలుష్య మూలాలు, సిల్ట్ పేరుకుపోవడం, జీవ వైవిధ్యాన్ని పరిశీలించి దెబ్బతినకుండా చర్యలు చేపట్టాలని ,మురుగునీరు, పారిశ్రామిక వ్యర్థాలు చెరువులోకి రాకుండా ఇంటర్‌సెప్షన్,డైవర్షన్ డ్రెయిన్లు, సీవేజ్ నెట్‌వర్క్, ఎస్ టి పి ల ఏర్పాటు ద్వారా నియంత్రించవచ్చని ఈ సందర్భం గా కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ సమావేశం లో కుడా సి పి ఓ అజిత్ రెడ్డి అదనపు కలెక్టర్ రవి బల్దియా సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్ ఆర్ డి ఓ రాథోడ్ రమేష్ ఇరిగేషన్, కుడా , బల్దియా ఈ ఈ లు కిరణ్ కుమార్ భీమ్ రావు మహేందర్ సంతోష్ బాబు ఇరిగేషన్ డి ఈ హర్షవర్ధన్ ఎన్ ఐ టి మాజీ ప్రొఫెసర్ పాండు రంగారావు తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుంచే 10 పరీక్షలు

**మహా వరంగల్ బ్యూరో:** ఈ నెల 14 నుంచి ఏప్రిల్ 16 వరకు తెలంగాణలో పదో తరగతి పరీక్షలు జరగనున్నాయి. పరీక్షల కోసం 2 వేల 6 వందల 76 పరీక్షా కేంద్రాల ఏర్పాటు చేసారు. 5 లక్షల 28 వేల 239 మంది విద్యార్ధులు పదవ తరగతి పరీక్షలు రాయనున్నారు. ఉదయం 9:30 నిమిషాల నుంచి మధ్యాహ్నం 12:30 నిమిషాల వరకు పరీక్షలు జరగనున్నాయి. 8096958096 మీ సేవ వాట్సప్ మొబైల్ నెంబర్ కు హైయ్ అని మెసేజ్ తో విద్యార్థులు హాల్ టికెట్ పొందే అవకాశం వుంది. హాల్ టికెట్ మీద క్యూ ఆర్ కోడ్ తో ఎగ్జామ్ సెంటర్ లొకేషన్ తెలుసుకునే అవకాశం వుంది. గత ఏడాది పదో తరగతి పరీక్షల్లో 92.78 శాతం ఉత్తీర్ణత విద్యార్థులు సాధించారు.



# 15 నుంచి ఒంటిపూట బడులు

**మహా వరంగల్ బ్యూరో:** పెరుగుతున్న ఎండల తీవ్రతను దృష్టిలో ఉంచుకుని రాష్ట్ర ప్రభుత్వం పాఠశాలల పనివేళల్లో మార్పులు చేసింది. ఈ నెల 15 నుంచి రాష్ట్రవ్యాప్తంగా ఒంటిపూట బడులు నిర్వహించాలని పాఠశాల విద్యాశాఖ నిర్ణయించింది. ఈ మేరకు విద్యాశాఖ డైరెక్టర్ ఇ నవీన్ నికోలస్ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ ఆదేశాల ప్రకారం ఈ నెల 15 నుంచి ఏప్రిల్ 23 వరకు రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ, ఎయిడెడ్, ప్రైవేట్ పాఠశాలలు ఒంటిపూట విధానంలోనే నడుస్తాయి. ప్రైమరీ, అప్పర్ ప్రైమరీ, హైస్కూల్స్ ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12:30 గంటల వరకు మాత్రమే పనిచేస్తాయి. తరగతులు ముగిసిన వెంటనే మధ్యాహ్నం 12:30 గంటలకు విద్యార్థులకు మధ్యాహ్నభోజనం అందిస్తారు. కాగా 10వ తరగతి పబ్లిక్ పరీక్షల నేపథ్యంలో విద్యార్థుల కోసం నిర్వహిస్తున్న ప్రత్యేక తరగతులు యథావిధిగా కొనసాగుతాయని ఉత్తర్వుల్లో స్పష్టం చేశారు. అలాగే, పదో తరగతి పరీక్షా కేంద్రాలుగా ఉన్న పాఠశాలలు పరీక్షలు జరిగే రోజుల్లో మధ్యాహ్నం 1 గంట నుంచి సాయంత్రం 5 గంటల వరకు పనిచేయాల్సి ఉంటుందని మిగతా రోజుల్లో ఈ కేంద్రాలు కూడా సాధారణ హాఫ్ టైమింగ్స్ పాటిస్తాయని తెలిపారు.

